TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 100 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.04.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# ఆర్టిసి బస్సును ఢీకొట్టిన టిప్పర్ - 19 మంది మృతి, 24 మందికి తీవ్ర గాయాలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మాటలకందని మహా విషాదం కాలేజీకి కొందరు దవాఖానకు మరికొందరు వ్యక్తిగత పనుల మీద ఇంకొందరు తాండూరు నుంచి తెల్లవారుజామునే హైదరాబాద్‌కు బయల్దేరారు. బస్సు చేవెళ్ల సమీపంలోకి రాగానే కంకర లోడుతో అతివేగంగా వస్తున్న టిప్పర్ మృత్యువు రూపంలో వారిని కబళించింది. ఈ ప్రమాదంలో బస్సు, లారీ డ్రైవర్లతో సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు. 24 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో ఇరుక్కున్న వారిని పోలీసులు అతికష్టమ్మీద బయటకు తీసి చేవెళ్ల, వికారాబాద్ ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘోర ప్రమాదం పట్ల ప్రధాని, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% తాండూర్ డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు సోమవారం తెల్లవారు జామున 4.30 గంటలకు తాండూరు నుంచి హైదరాబాద్ బయల్దేరింది. 6.30 గంటల సమయంలో చేవెళ్ల మండలం ఖానాపూర్ రెవెన్యూ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ దాటగానే షాద్ నగర్ మంచి వికారాబాద్ జిల్లా చిట్టెంపల్లికి కంకర లోడుతో ఎదురుగా వేగంగా వస్తున్న టిప్పర్ ఈ బస్సును ఢకొట్టింది. డ్రైవర్ క్యాబిన్‌ను చీల్చుకుంటూ ఐదు వరుసల సీట్ల వరకు వెళ్లి బస్సుపై పల్టీ కొట్టింది. టిప్పర్‌లోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడింది. ప్రమాద ధాటికి గాయాలతో కొందరు, కంకరలో ఇరుక్కుపోయి మరికొందరు మృతి చెందారు. చేవెళ్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. జెసిబి సహాయంతో టిప్పర్‌ను వేరు చేశారు. 19 మంది మృతదేహాలను గుర్తించారు. బస్సులో ఇరుక్కుపోయిన వారిని అతికష్టమ్మీద బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన 24 మంది ప్రయాణికులను దగ్గర్లోని ఆస్పత్రులకు, పంచనామా అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద స్థలిని స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పరిశీలించారు. మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల పరిహారం అందజేస్తామని మంత్రి పొన్నం ప్రకటించారు. ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, సబితా ఇంద్రారెడ్డిలకు స్థానికుల నుంచి నిరసన సెగ తగలడంతో అక్కడ నుంచి వారు వెళ్లిపోయారు.




రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి : సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ ఘటనకు గత బిఆర్‌ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని సిపిఎం తెలంగాణ నాయకులు డిజి.నర్సింహారావు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగాళ్ల భాస్కర్, ఇతర నేతలతో కలిసి ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హత్యల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది చనిపోతున్నాంటూ డిజిపి కార్యక్రమం నిర్వహించిన రెండు రోజుల్లోనే ఇలాంటి ఘటన జరగడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉదయాన్నే వెళ్తున్న టిప్పర్‌కు అనుమతి ఉందా? లేదా? అనేది తెలుసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆయన వెంట పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఫోన్ కోసం ఇంటికొచ్చి

యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామానికి చెందిన ఎంబిఎ విద్యార్థిని అఖిల ప్రియారెడ్డి ఆదివారం సెలవు ఉండడంతో శనివారం రాత్రి ఆమె సొంత గ్రామానికి కొత్త ఫోన్ కొనుక్కోవడానికి వచ్చారు. తిరిగి సోమవారం ఉదయం హైదరాబాద్ బయలుదేరారు. బస్సు ఎక్కి బయలుదేరిన తర్వాత ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు ఈ విషయం చెప్పారు. ఇంతలోనే ప్రమాదంలో ఆమె మృతి చెందడం పట్ల పట్ల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

దిక్కుతోచని స్థితిలో చిన్నారులు

తాండూర్ బృందావనీ కాలనీకి చెందిన అబ్దుల్ మజీద్ భార్య పిల్లలతో తాండూర్ నుంచి హైదరాబాద్ ఆస్పత్రికి వస్తున్నారు. ప్రమాదంలో ఆయన భార్య చనిపోయారు. తీవ్రంగా గాయపడిన మజీద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వీరి ముగ్గురు పిల్లలు అసలు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. వచ్చిపోయే వారిని చూస్తూ ఉండిపోయారు. వీరిని చూసి స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు.

కంకరలో చిక్కుకున్న టీచర్

వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన తొల్కట జయసుధ బంట్వారం గురుకుల పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. పని నిమిత్తం హైదరాబాద్ వస్తున్న క్రమంలో బస్సు ప్రమాదం జరగగా.. ఆమె కంకరలో చిక్కుకుని విలవిలలాడారు. ఆమెను నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

అనాథలైన చిన్నారులు

వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు లక్ష్మి, బంధయ్య ప్రమాదంలో చనిపోయారు. లక్ష్మికి బాగా లేదని హైదరాబాద్ ఆస్పత్రికి వెళు తున్నారు. పమాదంలో చనిపోవడంతో వీరి ఇద్దరు పిల్లలు శివనీల, భవాని (4వ తరగతి) అనాథలయ్యారు. తల్లిదండ్రుల మృతదేహాలను వద్ద చిన్నారుల రోదనలు మిన్నంటాయి.

తల్లీబిడ్డ మృతి..

ప్రమాదంలో తల్లీబిడ్డ మృతి చెందారు. తాండూర్‌కు చెందిన సెలెహా బేగంతో ఆమె కూతురు జహీరా ఫాతిమా (40 రోజుల బేబి) దుర్మణం చెందింది.

బస్సులో నుంచి తల్లీబిడ్డ మృతదేహాలను బయటకు తీసి రోడ్డుపై ఉంచిన ఫొటో కన్నీరు పెట్టించింది. తల్లి పక్కన చిన్నారిని పడుకోబెట్టడంతో ఆ దృశ్యాన్ని చూసి ప్రతి ఒక్కరూ కన్నీరు పెట్టారు.

అత్తాకోడళ్లు దుర్మరణం

ప్రమాదంలో అత్తాకోడళ్లు మృతి చెందారు. హైదరాబాద్ బోరబండకు చెందిన గోగుల గున్నమ్మ, కల్పన తాండూర్ నుంచి హైదరాబాద్ వస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదంలో ఇద్దరు చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

చేవేళ్ల బస్సు ప్రమాదంపై ప్రముఖుల దిగ్భ్రాంతి

చేవేళ్లలోని మీర్జాపూర్ శివారులో ఆర్‌టిసి బస్సు ఘటనపై ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబ సభ్యులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు.

నా ప్రగాఢ సానుభూతి : రాష్ట్రపతి ముర్ము

బస్సు ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలుపుతున్నా. గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను.

ఘటన బాధాకరం : ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

బస్సు ప్రమాదంలో భారీ ప్రాణ నష్టం బాధను మిగిల్చింది. ప్రాణాలు కోల్పోయిన వారితోనే నా ఆలోచనలు ఉన్నాయి. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుతున్నా. ఇంతమంది ప్రాణ నష్టం బాధాకరంగా ఉంది.

## భార్యను చంపిన భర్తకు యావజీవ కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు

కఠిన శిక్షణ వల్ల నేరాల శాతం దగ్గు ముఖం పడతాయి.
9 మంది సాక్షుల విచారణ
8 నెలలలో విచారణ పూర్తి చేసి నేరస్తునికి శిక్ష విధించి సరైన సమయంలో న్యాయస్థానం ద్వారా న్యాయం నిరూపణ.
పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వివరాలలో : నార్నూర్ మండలం భీమ్ పూర్ కొలం గూడా గ్రామము లోని నిందితుడు ఆత్రం మారుతి (36 ) తేది 04.02.25 అర్థ రాత్రి 11:30 గంటలకు ముద్దాయి ఆత్రం మారుతి తన భార్య అయినా బాధితురాలు ఆత్రం రుక్కు బాయి (26) తో తరుచు నీకు ఎవరితోనో అక్రమ సంబందం ఉన్నది అంటూ ఆమె తో గొడవ పడేవాడు, ఆరోజు బాధితురాలిని కింద పడేసి బండ రాయి తో తల పై, ఛాతి పై కొట్టి చంపి నాడు, చంపే సమయములో ఆమె కేకలు వేయడం వల్ల చుట్టూ పక్కవాళ్లు అక్కడికి రావడం గమనించడంతో, ముద్దాయి పారిపోయి నాడు. తదుపరి బాధితురాలి సోదరుడు సిడాం గంగారం ఫిర్యాదు మేరకు అప్పటి నార్నూర్ సీఐ రహీం పాషా ఫిర్యాదును స్వీకరించి క్రైమ్



నెంబర్ 14/2025 u/sec 103 BNS (302 IPC) కింద కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు జరిపి, కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆఫీసర్ ఎం. గంగాషింగ్ మరియు కోర్టు డ్యూటీ అధికారి జాదవ్ శ్రీనివాస్ లు 9 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పిపి శ్రీ. రహీం గారు నేరాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు తీర్పును వెలువరిస్తూ ముద్దాయికి (జీవిత ఖైదు, LIFE) యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1000 జరిమానా విధించడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి ఎం. గంగాసింగ్ తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో పోలీసు యంత్రాంగం కృషిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలు..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కర్నూలు బస్సు దగ్ధం ఘటన మరువకముందే చేవెళ్ల రోడ్డు ప్రమాదం చోటుచేసుకోవడం సంచలనాలకు కారణమవుతున్నది. దీంతో అనేక అంశాలు చర్చలోకి వస్తున్నాయి. రెండు ఘటనలు వేర్వేరు నేపథ్యంలో జరిగినప్పటికి బాధితులు, క్షతగాత్రులు పదుల సంఖ్యలో ఉండటంతో దేశవ్యాప్తంగా స్పందనలు వస్తున్నాయి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు ఇతరులు స్పందించిన విషయం తెలిసిందే. ఈతరుణంలో రోడ్డు ఇంజినీరింగ్‌తోపాటు తెలంగాణ ఆర్టీసీ చేపట్టాల్సిన అనేక చర్యలను గుర్తు చేస్తున్నది. ఈ విషయమై సాధారణ ప్రజలతోపాటు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు దీర్ఘకాలికంగా పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నాయి. బస్సుల సంఖ్యను పెంచాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. చేవెళ్ల ప్రమాద ఘటనకు టిప్పర్ అతివేగం, కంకర ఓవర్‌లోడ్ కారణమని ఆర్టీసీ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది.

ఆమేరకు మీడియాకు ఒక ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఇదిప్పుడు చర్చకు అవకాశం కల్పించింది. ఆర్టీసీ చెప్పేది నిజమే కావచ్చు. కానీ ఆర్టీసీ అంతర్గత పరిస్థితి ఏంటి? ఒక్కో బస్సు సీటింగ్ కేపాసిటీ 55 మాత్రమే. చేవెళ్ల ప్రమాద బస్సులో 72 మంది ప్రయాణిస్తున్నారు. అంటే 17 మంది అధికంగా ఉన్నారు. రోడ్డు ఇరుకుగా ఉందనీ, డివైడర్ లేకపోవడం కూడా ప్రమాదానికి కారణం కావచ్చని రవాణా శాఖ మంత్రి సైతం చెప్పారు. ప్రమాదాలకు ఆర్టీసీ నిర్లక్ష్యం కారణం కాదా ? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో సమస్య జఠిలమవుతూ వస్తున్నది. భౌతిక పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. జనాభా పెరుగుతున్నది. బస్సుల సంఖ్య పెరగకపోగా, తగ్గిపోతున్నాయి.

గత రెండేండ్లల్లో అదనంగా ఒక్క బస్సును పెంచలేదంటే ఆశ్చర్యం కలుగుతున్నది. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో తొమ్మిది వేల బస్సులు ఉన్నాయనేది అధికారిక సమాచారం. సీటింగ్ కెపాసిటీ ప్రకారం మూడు రెట్లు పెరగాలి. అంటే రాష్ట్ర ప్రజల అవసరాల నిమిత్తం 27 వేల బస్సులు అవసరం. కానీ అలా లేవు. చట్టం అమలు కావడం లేదు. సీటింగ్ కెపాసిటీ ప్రకారం బస్సులు నడపాలంటే తెలంగాణలో ఒక్క బస్సు తిరగదని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. సంఖ్యను పెంచడంతోపాటు ప్రయివేటు వాహనాలను రోడ్లమీదకు అనుమతించకూడదు. లోడ్ పర్యవేక్షణ చేయాలి.

రోడ్లను ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలి. పాతవాటిని తీర్చిదిద్దాలి. రవాణా వాహనాలకు ఒకే పర్మిట్ వచ్చింది. అలాగే హైదరాబాద్‌తోపాటు తెలంగాణ ప్రధాన నగరాలు, పట్టణాలకు దాదాపు 5000 బస్సులు తిరుగుతున్నాయి. వీటిపై నియంత్రణ ఎవరిది ? అలాగే తెలంగాణ ఆర్టీసీ హైర్ చేసుకున్న బస్సులు 3200. మొత్తం బస్సుల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది.

# ఫీజుల విడుదలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

బంజారాహిల్స్ :అమృత్ తెలంగాణ: విద్యార్థుల ఫీజులు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతోపాటు బెదిరింపులకు పాల్పడటంతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయాల వద్ద సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ క్రమంలో మంత్రుల నివాస సముదాయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర తోపులాట జరిగింది. అనంతరం విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు ఇవ్వకుండా.. రాష్ట్రంలో 15 లక్షల మంది పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లకుండా ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కాలంలో రూ.6,300 కోట్లు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4,100 కోట్లు.. మొత్తం రూ.10,500 కోట్లు ఫీజు బకాయిలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, హాస్టల్స్ బకాయిలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రయివేటు విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు కూడా ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని తెలిపారు. విద్యా శాఖకు కనీసం మంత్రిని కూడా కేటాయించకుండా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకొని స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ పథకాన్ని




ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేల ఒక్క నెల వేతనం కూడా పెండింగ్‌లో ఉండవు కానీ విద్యార్థుల ఫీజులను మాత్రం ఎందుకు పెండింగ్‌లో పెడుతున్నారని ప్రశ్నించారు. వెంటనే ఫీజులు విడుదల చేయకపోతే ఎమ్మెల్యేలు, మంత్రులను ఎక్కడికక్కడా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిరణ్, నాయకులు శంకర్, కె.అశోక్ రెడ్డి, జి.కార్తీక్, అవినాష్, లెనిన్ గువేరా, జూనుగరి రమేష్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల విద్యార్థి నాయకులు నాగేందర్, రజనీకాంత్, ప్రవీణ్, ఆంజనేయులు, కైలాస్, చరణ్ తేజ, చరణ్, లిఖిత్, చందు, ఇర్ఫాన్, రేష్వంత్, కిషోర్, పవన్ పాల్గొన్నారు.

## జిల్లాలో మిగిలిన మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడ్రా సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆధ్వర్యంలో జరిగింది.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మొత్తం ఆరు దుకాణాల కేటాయింపులు ఈ కార్యక్రమంలో పూర్తయ్యాయి. ఎక్సైజ్ పాలసీ -2025-27 ప్రకారం మిగిలిన 6 షాపులకు టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. ప్రక్రియ మొత్తం ఫోటో, వీడియో రికార్డింగ్‌తో పూర్తి పారదర్శకంగా సాగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగిందన్నారు. డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపు సదుపాయాలను వేదికపైనే కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా, తగిన పోలీసు బందోబస్తు కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, జిల్లా అధికారులు, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత కోసం మాజీ హెూంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ నగేశ్ తెలిపారు.

### సోమవారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు.








మీడియాతో మాట్లాడుతున్న అదిలాబాద్ ఎంపీ జి నగేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనదని, ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాల వల్లే భారత దేశం ఏకతా బంధంతో కట్టుబడి నిలిచిందని పేర్కొన్నారు. వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 12న జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం, ఐక్యత ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి యువతలో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం, సేవలను తెలుసుకోవడం నేటి తరం బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు.

## జిల్లాల్లో చేప విత్తనాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా పాలనాధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో చేప విత్తనాల పంపిణీని నవంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, స్థానిక ప్రజాప్రతినిధులు, సీడ్‌స్టాకింగ్ కమిటీతో కలిసి విత్తనాల పరిమాణం, నాణ్యతను పరిశీలించి పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలో చేప మార్కెట్లు, స్టాళ్ల ఏర్పాటుకు భూమి గుర్తింపు పనులు వేగవంతం చేయాలని, చేపల ఉత్పత్తి పెంపు కోసం ఉత్పత్తి కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చేపల పోషక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూడా అధికారులు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడక గదుల ఇళ్లను ఈ నెలాఖరుకల్లా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు.






సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కెఆర్కే, మావలలోని రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మతుల పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కెఆర్కే కాలనీ, మావలలో నిర్మించిన 982 రెండు పడక గదుల ఇళ్లను నవంబర్ నెలాఖరుకల్లా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఇందుకోసం త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విద్యుత్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా 618 మంది లబ్ధిదారులను గుర్తించామని, వార్డ్ ఆఫీసర్లు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హులు, అనర్హులను తేల్చి జాబితాలను సిద్ధం చేయాలనీ ఆదేశించారు. L1, L2, L3 కేటగిరీల వారీగా జాబితాలలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ఈ చౌహాన్, ఆర్అండ్‌బీ శాఖ ఈఈ నర్సయ్య, జిల్లా హౌసింగ్ నోడల్ అధికారి షకీర్, మున్సిపల్ కమిషనర్ రాజు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మర్రిగూడ :అమృత్ తెలంగాణ: మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ పత్తి కొనుగోలు కేంద్రం ను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం కు రైతులు తీసుకువచ్చిన పత్తిని,కొనుగోలు కేంద్రంలో ఉన్న మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించి,రైతులతో మాట్లాడారు. దళారుల వద్ద పత్తిని అమ్ముకొని నష్టపోవద్దని, నాణ్యమైన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతులు కన్ఫ్యూజ్ కాకుండా కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు చేపట్టాలని, ప్రతిరోజు కొనుగోలు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, రైతులకు ఇబ్బంది కలిగించిన కొనుగోలులో అక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని యాజమాన్యానికి హెచ్చరించారు.



## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను సమీక్షించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించి, విద్యార్థులకు కలిపిస్తున్న వసతులను పరిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదారులకు యాప్ ద్వారా మార్కౌట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెల్తారోడా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ తానూరు మండలం బెల్తారోడా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బెల్తారోడా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, రైతులకు టోకెన్లు జారీ చేయడం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైందని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముధోల్, బోరేగావ్ (ముధోల్ మండలం), బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## భవనంపై నుంచి పడి బాలుడి మృతి

మంచిర్యాల :అమృత్ తెలంగాణ: ఆడుకుంటున్న సమయం లో కాలు జారీ బాలుడు ఐదు అంతస్థుల భవనం పై నుండి క్రింద పడి దుర్మరణం చెందాడు.మంచిర్యాల లో జరిగిన ఈ ఘటన తో బాలుడి కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు చెందిన బాలసంకుల రాజా శేఖర్, శృతి దంపతులకు కూతురు సహస్ర, కొడుకు సహార్ష్ (10). కుటుంబ సభ్యలతో కలిసి నిర్మల్ లో నివాసం ఉంటూ ఖానాపూర్ తర్లపాడు లో ప్రభుత్వ ఉపధ్యాయుడు గా విధులు నిర్వర్తిస్తున్నాడు రాజ శేఖర్. అక్టోబర్ 31 నా శృతి సోదరుడు ( సహార్ష్ మేనమామ ) వివాహం మంచిర్యాలలో ఉండగా శృతి తన భర్త, పిల్లలతో కలిసి మంచిర్యాల లోని గౌతమి నగర్ లో గల అవినాష్ అపార్ట్మెంట్ లో ఉండే తల్లి గారి ఇంటికి వస్తారు..పెళ్లి అనంతరం సోమవారం జరిగిన కార్యక్రమం లో భాగంగా భోజనాలు చేసిన పిల్లలు అందరూ కలిసి అపార్ట్మెంట్ పై అంతస్తూ కు వెళ్లి ఆడుకునే క్రమంలో ప్లాస్టిక్ రేకు పై సహార్ష్ కాలు వేయడంతో జారీ 5వ అంతస్తూపై నుండి క్రింద పడ్డాడు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలువెంటనే విడుదల చేయాలి.






అమృత్ తెలంగాణ మెట్ పల్లి నవంబర్ 03: మెట్పల్లి ఆర్డీవో కార్యాలయం ముందు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు,లెక్చరర్ లు ఆందోళన నిర్వహించారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి లో జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఆందోళన బాట పట్టారు. కళాశాల నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్ డి ఓ కార్యాలయం ముందు విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్షిప్ రాకపోవడం వల్ల పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు, కాబట్టి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వెంకట కుమార్, మరియు వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా వైద్య సేవలు పల్లె దవఖానాను ప్రారంభించిన అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పల్లె దవఖానాల ఏర్పాటుతో ప్రజలకు వైద్య సేవలు మరింతగా చేరువయ్యే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ లోని 170 కాలనీలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కింద నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె దవఖానాను జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తో కలిసి సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దవఖానాలోని వైద్య సేవలు, తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రూ. 20 లక్షల రూపాయలతో ఈ పల్లె దవఖానాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పల్లె, బస్తీ దవఖానాల ఏర్పాటుతో ఆయా కాలనీలోనే వైద్య సేవలను అందించేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఈ దవఖానాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, బిజెపి నాయకులు స్వామి రెడ్డి.. తిరుమలేష్ ముకుందరావు తదితరులుపాల్గొన్నారు

# సోయా బిన్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలి.
అకాల వర్షంతో తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.
మా బోథ్ నియోజకవర్గ ప్రజల ప్రధాన పంటలైన పత్తి,సోయా,మొక్క జొన్న, శనగ,వేరు శనగ పంటలకు కూడా బోనస్ ఇవ్వాలి.



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నేరడిగొండ,బోథ్,ఇచ్చోడ, తాంసి,భీంపూర్, మండల కేంద్రలలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సోయా బిన్ మరియు మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతుల మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని అన్నారు కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి ఆ యాప్ ఇప్పుడే అమలు చేయకుండా క్రమ క్రమంగా యాప్ మొదలు పెట్టాలి అని అన్నారు చాలా మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు లేవు ఉన్న నెట్వర్కులు లేవు కావున ఈ ఒకటి రెండు సంవత్సరాలు పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలి అని అన్నారు.లి అదేవిధంగా రైతులు ఎవరుకూడా దళారులకు పంట అమ్మి మోసపోవద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు

# పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అదిలాబాద్ జిల్లా కేంద్రం పలు గ్రామాలకు చెందిన వివాహ వేడుకలు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ఫంక్షన్ హాల్లలో జరగగా ఆ వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్
వివరాలు.

1) తిరుమల క్లాసిక్ గార్డెన్ లో మల్లెపూల నర్సయ్య కుమారుని వివాహనికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లి

2) పొన్నారి సిరిగిరి సంతోష్ గారి కూతురి వివాహం అదిలాబాద్ లోని తానీషా గార్డెన్ లో జరగగా వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించినా గౌరవ బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు

3) చౌహాన్ సుభాష్ సుంకిడి గార్ల కూతురి వివాహం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని %ూఖ% భవన్ లో జరగగా వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించినా బోథ్ ఎమ్మెల్యేఅనిల్ జాదవ్

4)నూతన వదు వరులను ఆశీర్వదించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన బండల శ్రీనివాస్ రెడ్డి కుమారుని వివాహం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జగన్నాథ్ రిసార్ట్ లో జరగగా వివాహానికి హాజరు నూతన వదు వరులను ఆశీర్వదించారు.

# బోథ్ నూతన సీఐ గా డి గురుస్వామి బాధ్యతల స్వీకరణ.

## గంజాయి గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా రూపుమాపాలనీ సూచించిన జిల్లా ఎస్పీ. సిబ్బంది పనితీరు, పోలీస్ స్టేషన్ల నిర్వాహన సక్రమంగా జరగాలని సూచన.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి బోథ్ సీఐ గా డి గురుస్వామి బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సూచిస్తూ బోథ్ సర్కిల్ పరిధిలో రెండు పోలీస్ స్టేషన్లో గంజాయి గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు పూర్తికా రూపుమాపే దిశగా పోలీసు విధులను నిర్వర్తించాలని, రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో సిబ్బంది పనితీరు, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటిస్తూ ఉండే విధంగా పర్యవేక్షించాలని సూచించారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాలలో పనిచేసిన డి గురుస్వామి, నూతనంగా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జిల్లాకు రావడం జరిగింది. ఇంతకు మునుపు స్పెషల్ బ్రాంచ్ వరంగల్ నందు విధులు నిర్వర్తించి బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బదిలీ కావడం జరిగింది.

# మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



రిబ్బన కట్ చేస్తున్న ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్



సమావేశం హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ : రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) ద్వారా క్వింటాలుకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు. పంటను బాగా ఆరబెట్టుకొని తెస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. తేమశాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని భరోసా ఇచ్చారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్స్, 17 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తేమశాతం విషయంలో అధికారులు సడలింపు ఇవ్వాలని ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పత్తిని వీలైనంతగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులందరికీ మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో కలెక్టర్, శాసనసభ్యులు సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించారు. ప్రతి గింజ సోయా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. దశలవారీగా టోకెన్లు జారీ చేసి పంటలన్నింటినీ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్ అహ్మద్ సిద్ధిఖీ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మూఢో నమ్మకాలు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై గణేష్.



అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రజలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ నర్సాపూర్ జి మండలంలోని టెంబుర్ని గ్రామంలోమూఢనమ్మకాలపై నర్సాపూర్జి పోలీస్ ఆధ్వర్యంలోఅవగాహన సదస్సు నిర్వహించడంజరిగినది. ఈసదస్సులోముఖ్యంగా మూఢనమ్మకాలపై, సైబర్ నేరాలపై మారకద్రవ్యాలపై మరియు ట్రాఫిక్‌రూల్స్‌పై పోలీస్‌ఆధ్వర్యంలోకళాబృందంచే నిర్వహించడం జరిగినది.

. ఇట్టి సదస్సులో నర్సాపూర్ ఎస్సై గణేష్,స్టేషన్ సిబ్బంది మహేందర్, సంతోష్, శేఖర్ సురేష్ మరియు కళాబృందం సభ్యులు సుధాకర్ పాల్గొనడం జరిగినది.

# మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్......



హరీష్ రావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

హైదరాబాద్ నవంబర్ 3 అమృత్ తెలంగాణ మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారిని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, పరామర్శించారు. హరీష్ రావు, తండ్రి తన్నీరు సత్యనారాయణ, మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ, ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు..

# వెల్లుల్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**అమృత్ తెలంగాణ మెట్ పల్లి రూరల్ నవంబర్ 03:**

మెటుపల్లిమండలంలోని వెల్లుల్ల గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం.ప్రారంభించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. ఈ కార్యక్రమంలో వెల్లుల్ల గ్రామ రైతులు,విడిసి సభ్యులు,గ్రామ నాయకులు,అధికారులు పాల్గొనారు.

## లబ్ధి దారులతో కలిసి వెళ్లి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి వెళ్ళి ప్రజావాణిలో ఫిర్యాదు, మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 3 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన ఇందిరమ్మ ఇళ్లు ఎన్నో సమస్యల మధ్య ముందుకు సాగుతుంది . మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన మంగళారపు లలిత ధర్మరాజు,పిట్టల అనసూయ గంగాధర్ లకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగినది . దానిలో భాగంగా పంచాయితీ కార్యదర్శి పలు మార్లు ఫోటో క్యాప్చర్ చేయడంతో సాంకేతిక లోపం కారణంగా అది ఓకే కాక పోవడం ఒకరి సమస్య ఐతే , పిట్టల అనసూయ గంగాధర్ యొక్క పేరు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల లిస్టులో రావడంజరిగింది, కానీ ఇప్పటి వరకు ప్రోసీడింగ్ పేపర్ రాక పోవడం వలన ,వీళ్ళ ఇద్దరి ఇళ్ల పనులు ఎంతవరకూ ముందుకు సాగక పోవడంతో ఇట్టి సమస్యను మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సమస్యను పరిష్కార దిశగా తీసుకెళ్తూ ,కలెక్టరేట్ లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఇళ్ల లబ్ధిదారులతో కలిసి వెళ్ళి ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు వీరికే కాకుండా ఎవరి ఏ సమస్య ఉన్న తక్షణమే సంబంధిత అధికారుల చేత స్పందింప చేయాలని తను చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు

## పంట మార్పిడి పై రైతులు దృష్టి సారించాలి

సోయాకొనుగోలులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ బేల న్యూస్ : పంటను అమ్ముకునేందుకు మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులకు సూచించారు. బేల, జైనథ్ మండల కేంద్రంల్లో సోమవారం సోయా కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా తూకం కాంట కు ప్రత్యేక పూజలు చేసి, పంటను తీసుకువచ్చిన తొలి రైతును శాలువాతో సత్కరించారు. పత్తి, సోయా సాగు కాకుండా ఇతర పంటల మార్పిడి పై రైతులు దృష్టి సారించాలని సూచించారు. రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గుంతలో ఇరుక్కున్న స్కూల్ బస్సు



మిర్యాలగూడ 17 మంది విద్యార్థులతో వెళ్తున్న బస్సు ఒక్కసారిగా గుంతలో ఇరుక్కున్న ఘటన సోమవారం సాయంత్రం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. వివరాలకు వెళితే.పట్టణంలోని ఓ ప్రయివేట్ పాఠశాల బస్ పిల్లలను దించేందుకు వెళ్లగా.. అగ్రిగోల్డ్ కాలనీలో ప్రమాదవశాతు గుంతలో ఇరుక్కొని ఒక వైపు ఒరిగింది. ఆ సమయంలో బస్ లో 17 మంది పిల్లలు ఉన్నారు. అప్రమత్తమైన డ్రైవరు వెంటనే పిల్లలను కిందికి దించారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. పిల్లలకి ఏమి కాకపోవడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు

## దాతలు ఇచ్చిన హైమాస్ లైట్ల నిర్మాణం (గంగా నదిలో) ఎప్పుడు మొదలు పెడతారు, మొగిలిపేట గ్రామస్థులు.. హైమాస్ లైట్ల కోసమే ఇచ్చాం ,ఆడంబరాలకు కాదు. దాతలు..

మల్లాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 3 మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం వీడీసీ సభ్యులకు, అల్లె శంకర్ విమల దంపతులు కోరుట్ల వాస్తవ్యులైన వీరు మొగిలిపేట గోదావరి(గంగా) నది తీరంలో భక్తుల సౌకర్యార్థం హైమాస్ లైట్ల నిర్మాణానికి మొగిలిపేట గ్రామాభివృద్ధి కమిటీకి యాభై ఒక(51000) వేల రూపాయలు 26-12-2024 రోజున గత సంవత్సరం ఉన్న సభ్యులకు విరాళంగా అందజేశారు .కానీ ఇప్పటి వరకు ఆ యొక్క పనులు మొదలు కూడా పెట్టక పోవడం విడిసి సభ్యుల పనితనానికి నిదర్శనమని గ్రామస్థులు అనుకుంటున్నారు . విరాళాలనేవి పేరుకోసం ,జ్ఞాపకార్థం కోసం ,మంచి జరగాలన్న ఉద్దేశంతో నగల రూపంలో, ధన రూపంలో ఇస్తారు . కానీ ఇచ్చే దాతలకు ఇవన్నీ జరగనప్పుడు విరాళాలు ఎందుకిస్తారని గ్రామస్థులు చెవులు కొరుక్కుంటున్నారు .గతంలో ఉన్న కమిటీ చేయకపోతే, ఇప్పుడున్న కమిటీ ఎందుకు చేయట్లేదో ,ఎందుకు చేయించట్లేదో చెప్పాలని ఒకవేళ ఇప్పుడున్న విడిసి సభ్యులు చేయిస్తలేరంటే దాతలు ఇచ్చిన ఆ నగదు ఇప్పటి కమిటీకి రాలేదేమోనని ,దీనికి ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలని గ్రామస్థులు అడుగుతున్నారు. ఏ ఒక్కరిని కదిలించిన ఒక్కొక్క సమాధానం చెప్తున్నారు .ఒక దానికోసం విరాళంగా ఇచ్చిన దాన్ని పనులు జరిపించకపోతే విరాళాలు ఎవరు ఇవ్వరని ప్రజలు భావిస్తున్నారు .ఇచ్చిన దాతలు అడిగితే విడిసి వారు ఏం చెప్తారు ? ఏం చెప్పినా అది కంటి తుడుపు చర్యే అవుతుందని గ్రామస్థులు అనుకుంటున్నారు . గ్రామంలో(ప్రతి) విడిసి




సభ్యులు రాజ్యాంగేతర శక్తిగా మారారని గోదావరిలో హైమాస్ లైట్లు నిర్మాణం తొందరగా జరిపించాలని దాతలు, గ్రామస్థులు కోరుతున్నారు.

## పెండింగ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి




మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: పెండింగ్లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని విజేత డిగ్రీ కళాశాల నిరవదిక బంద్ సోమవారం ప్రారంభమైంది. కళాశాలలో బంద్ చేసి ప్రవేట్ అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు ఇవ్వక పోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. అధ్యాపకుల జీవితాలు దిక్కు తోచని స్థితిలోకి నెట్టి వేయబడ్డాయన్నారు.యాజమన్యాలు నిరవధిగా అర్ధాంతరంగా కళాశాలలను మూసివేయడంతో అధ్యాపకుల పరిస్థితి గోరంగా మారిందన్నారు.

## జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్స్టాగ్రామ్లో యాక్టివ్గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్స్టాగ్రామ్లో యాక్టివ్గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్లో కాఫీ లేదా వాటర్ గ్లాస్తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫోటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్స్టాగ్రామ్లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్గా, కాన్ఫిడెంట్గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?

మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్



డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

## పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ

ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com